**MS – 117**

# II Semester B.A./B.Sc./B.Com./B.B.M./B.H.M./B.C.A./B.Sc. (FAD) Examination, May/June 2014
## (Freshers Scheme) (2013-14 and Onwards)
## LANGUAGE TELUGU (Paper – II)
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours Max. Marks : 100

I. ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయునది. **8**

1) "ఈ రాజన్యుని మీదనే గవిత సాహిత్య స్ఫురన్మాధురీ
చారు ప్రౌఢిని జెప్పి పంప విని మాత్సర్యంబు వాటించిన
త్క్రూరుండూరకె తప్పు పట్టె నట యేదీ లక్షణంబో యలం
కారంబో పదబంధమో రసము చక్కంజెప్పు డాతప్పునన్"

2) జననీ ! నీవు మహా పతివ్రతవు, నీ సౌశీల్య మిల్లాంధ్ర కె
ల్లను మేల్బంతి, రఘూద్వహాంఘ్రి యుగళీలగ్నాత్మవైయుండుమీ
యని నే నెవ్వడ విన్నవింప బతిచాయన్‌జేసి, నిన్నొంటి డిం
చిన పాపాత్ముడ, నూరికేగు మనుచున్ సెల్విచ్చెదే నావుడున్.

ST. CLARET COLLEGE LIBRARY

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×5=15)**

1) కలడు కలం డనెడువాడు గలడో లేడో.

2) మల్లె వట్టిన చేని క్రమంబు గాగ.

3) పర విద్యాధీనత భూపాల సభల దేజము గలదే ?

4) రావి చెట్టు ఆయుర్దాయం ఎంతో ?

5) ఆయన జీవితమంతా ప్రధానంగా రామమయమైనది.

6) అది వీరయుగము. వీరచరిత్ర గ్రంథములు వచ్చుటలో నాశ్చర్యమేమి ?

III. గజేంద్రుని ఆలాపము, విష్ణువు రక్షించిన విధమును వివరించునది. **14**

**లేదా**

ఇందీవరాక్షుని శాప విమోచనము తెలుపునది.

P.T.O.

IV. సీతా లక్ష్మణుల శోకమును వర్ణించునది. 14

లేదా

నత్కీరుడు శాపము పొందిన విధమును తెలుపునది.

V. రావి చెట్టు చుట్టూ జరిగే విశేషాలను తెలుపునది. 14

లేదా

త్యాగయ్యగారి భక్తి రసమును తెలుపునది.

VI. నన్నయ చిన్నయల విశిష్టతను తెలుపునది. 14

లేదా

రెడ్డి రాజులు తెలుగు సాహిత్యమునకు చేసిన సేవల నెన్నునది.

VII. a) ఈ క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. (3×4=12)

1) నీరాశ 2) ఊరకయుండె 3) తప్పు వట్టి

4) చెక్కుటద్దము 5) నిట్టూర్పు 6) ఇక్కరువు

b) ఈ క్రింది పద్య పాదమునకు గణ **విభజన** చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది. 4

ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై

c) ఈ క్రింది పద్యము నందలి **అలంకారమును** వివరించునది. 5

అల్లలన యతని వచనము

లెల్లన్ విని, మొదలు నఱుక నించుకవడిలోఁ

ద్రెళ్ళెడి కదళీకవలె ! హా

తల్లీ' ! యని బెట్టు సొరగి ధరపై బడియెన్.